★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు


ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 15 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 మార్చి 16-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

*(పాఠకుల కోరికపై మరో సారి)*
*(గతసంచిక తరువాయి)*




★ ఆయన జనసమూహములతో ఇంక మాటలాడుచుండగా ఆయన తల్లియు, సహోదరులును ఆయనతో మాటలాడ గోరుచూ వెలుపల నిలిచియుండిరి. అప్పుడొకడు ఇదిగో నీ తల్లియు, సహోదరులును నీతో మాటలాడవలనని వెలుపల నిలిచియున్నారని ఆయనతో చెప్పెను. అందుకాయన తనతో ఈ సంగతి చెప్పినవాని చూచి, నా తల్లి యెవరు? నా సహోదరులెవరు? అని చెప్పి తన శిష్యులవైపు చెయ్యిచాపి ఇదిగో నా తల్లియు నా సహోదరులును, "పరలోకమందున్న నా తండ్రి చిత్తము" చొప్పున చేయువాడే నా సహోదరుడు నా సహోదరి నా తల్లియునై యున్నాడనెను.

ప్రియులారా! పై దేవుని మాట చదివారు. మనమైతే మన బ్రతుకుకాలంలో మన వారిని గూర్చి అలా అనగలమా? దేవుని చిత్తము చొప్పున చేయువారినే ఆయన తల్లి, సోదరి, సోదరులన్నారు. దేవునికి చిత్తముందని, దేవుని ఇష్టప్రకారము మనందరము భూమిపై జీవించి, మరణం తరువాత దేవుని చెంతకు అనగా పరలోకం చేరాలని తెలుసుకుని జీవిస్తున్నవారు విజ్ఞానయుగం అనుకుంటున్న నేటి దినాలలో ఎందరుంటున్నారు? ఎందరికి వారి తల్లిదండ్రులు దేవుని గూర్చి, ఆయన సంకల్పాలను గూర్చి బోధిస్తున్నారు. అలాంటి తండ్రులు, తల్లులు బహుకొద్దిమందే ఉంటారు. అనేకులు తమవారికి జీవితం ఒక పరుగు పందెమని, పరుగెత్తి గెలుస్తూనే ఉండాలని, నిలబడితే ఓడిపోతారని చెప్తూ తమవారిని జీవితమనే పరుగుపందెంలో గెలిచే వారుగా ఉండాలని చూచుటకు ప్రయాసపడుట చూస్తున్నాం. అలా చేయుట, చెప్పుట వారిని ఎంతవరకు గెలిచేవారుగా లోకంలో నిలబెడుతుందని ఆలోచిస్తే వారి జీవితాలలో గెలుపు తక్కువగానే ఉంటుంది. ఒకవేళ వారు గెలిచినట్లున్నను వారిని ఆ గెలుపు మానసిక ఒత్తిడికి గురిచేయకతప్పదు. మనసుకి శాంతివ్వని గెలుపు గెలుపెలా అవుతుంది? ఆలోచించాలి. కాలేజీ పిల్లలను అలా ఒత్తిడికి గురిచేయుట వలన అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మనము తరచూ పేపర్లలో చూస్తుంటాము. ఆ విధంగానే అత్యున్నత స్థాయికి జీవితంలో ఎదిగామని తలంచువారిలో కొందరు ఆత్మహత్యలతోనే తమ జీవితాలను ముగించుకొనుట మనకు తెలియని విషయంకాదు. వారలా అగుటకు వారికి కలిగే మానసిక ఒత్తిడే కారణమని మానసిక ఒత్తిడిలపై రీసెర్చి చేసినవారు తెలియజేస్తున్నారు.

★ ఒక మనుష్యుడు లోకమంతయు సంపాందించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము.

పైమాట ఆత్మహత్యలతో ప్రాణాలు పోగొట్టుకున్న అనేక లోక ప్రసిద్ధులను గూర్చి ఎంత చక్కగా ప్రభువైన యేసు వివరించారో చూసారు. మనకు, మన కుటుంబాలకు అటువంటి శ్రమలు కలుగకూడదని, మనమంతా దేవుడిచ్చిన ప్రశాంత వాతావరణంలో, మానసిక ప్రశాంతతో జీవించునట్లు ఉండాలని దేవుని వేడుకుందాము. అటువంటి మంచి జీవితం దేవుడు మనందరకును దయచేయును గాక. ప్రభువైన యేసుక్రీస్తు చేసిన కార్యాలు తలచుకొంటే ఆయనెలా అంతటి గొప్పకార్యాలు చేయగలిగారు అని పరిశీలిస్తే ఆయన బాల్యం నుండి దైవభక్తి, దేవుని పనులయందు ఆసక్తి యుండుటవలననే విషయం బైబిలు చదివిన వారికి సుళువుగానే తెలుస్తుంది. దేవుని యందు భయభక్తులు గలవారందరూ తమ బ్రతుకుకాలంలో ఉన్నతులుగానే జీవిస్తారు. అటువంటివారు ఎటువంటి ఒత్తిడి ఎదురైనా సునాయాసంగా జయిస్తారు. యేసుక్రీస్తు బాల్యమందే దేవుని యందు ఆసక్తి కలిగిఉండేవారన్న విషయాన్ని తెలియజేసే వాక్యము....

★ ఆయన పన్నెండేండ్ల వాడై యున్నప్పుడు పస్కాపండుగ ఆచరించుటకై వాడుక చొప్పున వారు యెరూషలేముకు వెళ్లిరి. ఆ దినములు తీరిన తరువాత వారు తిరిగి వెళ్ళుచుండగా "బాలుడైన యేసు" యెరూషలేములో నిలిచెను. ... మూడు దినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకుల మధ్యను కూర్చుండి వారి మాటలను "ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచు' ఉండగా చూచిరి. ఆయన మాటలు వినిన వారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయమొందిరి. ఆయన తల్లిదండ్రులు ఆయనను చూచి "మిక్కిలి ఆశ్చర్యపడిరి"... ఆయన- మీరేల నన్ను వెదకుచుంటిరి? "నేను నా తండ్రి పనులు మీద నుండవలెనని" మీరెరుగరా అని వారితో చెప్పెను.

ప్రభువైన యేసు పన్నెండేండ్ల బాలునిగా ఉన్నప్పుడు దేవుని జ్ఞానం మాట్లాడి బోధకులను, తల్లిదండ్రులను, విన్నవారందరిని ఆశ్చర్యపడేట్లు చేశారు. బాల్యం నుండే ప్రభువు పరలోకపు తండ్రిని

2లో..

## మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ (యం.సి.టీ)

**విశాఖపట్టణం**

**(సిరంపూర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల)**

**యువతకు వాక్య పరిచర్య పరిజ్ఞానాన్ని అందించి, పరిశుద్ధ బైబిలు గ్రంథమును క్రమ పద్ధతిలో బోధించగల సామర్థ్యాన్ని పెంపొందించుటకు బలమైన సేవకులైన నాయకులుగా మరియు సువార్త - సంఘ పరిచర్యలకు పనికొచ్చురీతిలో తర్ఫీదు నొందుటకు పిలువబడిన యువకులు, యువతుల నుండి క్రింది తరగతుల ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నాము.**

**ENGLISH MEDIUM COURSES OFFERED**

| | | |
|---|---|---|
| ఇంటిగ్రేటెడ్ బి.డి<br>Integrated B.D. | ఇంటర్ పాసయిన వారికి<br>Inter Pass | ఐదు సం॥ల కోర్సు సిరంపూర్ డిగ్రీ<br>(Serampore Degree) |
| బ్యాచులర్ ఆఫ్ థియోలజీ<br>B.Th. | ఇంటర్ పాసయిన వారికి<br>Inter Pass | నాల్గు సంవత్సరాలు, యం.సి.టి. డిగ్రీ<br>(College Degree) |
| సి.టి.హెచ్. / డిప్లొమా<br>C.Th/Diploma | పదవ తరగతి పాసయిన వారికి<br>X Pass | రెండు సంవత్సరాలు. యం.సి.టి. డిగ్రీ<br>(College Degree) |

ప్రత్యేకతలు :


- ❑ విశాలమైన తరగతి గదులు - సువిశాలమైన ఆవరణం - ఆధునిక వసతులు గల భవంతులు
- ❑ ఆధ్యాత్మిక పరిణితికి అహర్నిశలు పరిశ్రమించే ఉన్నత విద్యావంతులైన అధ్యాపక బృందం
- ❑ వేలాది గ్రంధాలతో కూడిన ఆధునిక వసతులు గల గ్రంథాలయం - అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం
- ❑ సాధనతో పాటు అభ్యాసన

అప్లికేషన్ మరియు వివరములకు వెంటనే రూ. 75/- యం.ఒ.చేయండి

డైరెక్టర్ (లేదా) ప్రిన్సిపాల్
మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ
ఫ్లాట్ నెం. 5-7, కొమ్మాది రోడ్, మధురవాడ
విశాఖపట్నం - 530 041
ఫోన్ : 0981-2739803, 2526342
ఇ-మెయిల్ : mctvizag@sify.com

**టిక్కెట్ల పంపిణీలో క్రైస్తవనాయకులకు వై.యస్. అన్యాయం చేసారా?** 2 లో...

**'సత్యం' పై మరింత సమన్వయం!** 2 లో...



పాస్టర్ల సహవాసాలతో ముఖ్యమంత్రి వై.యస్. అల్లుడైన బ్రదర్ **ఎం. అనిల్‌కుమార్** కాంగ్రెస్‌ను బలపరుస్తున్నారా?! వచ్చేసంచికల్లో....



**చేవెళ్ల నుండి వై.యస్. ప్రచారయాత్ర షురూ**

చేవెళ్ల చెల్లెమ్మ సెంటిమెంటే కారణమా?

**మహా కూటమి పొత్తుల్లో లుకలుకలు!**



- ❑ డెడ్‌లైన్లతో పంతం నెగ్గించుకున్న కెసియార్!
- ❑ వేచి చూసిన రాఘవులు, నారాయణ
- ❑ మొత్తానికి అభ్యర్థుల ఖరారులో తకరారు?
- ❑ ఇక ప్రచారంలో అధినాయకులు

**జాబితాలు వెల్లడిచేస్తున్న పార్టీలు    పార్టీ ఆఫీసుల్లో గందరగోళాలు**

**టిక్కెట్టు లభించని వారి అభిమానుల వీరంగం**

**గ్రహాంతర వాసులున్నారు -అద్దంకి రంజిత్ ఓఫీర్** 5 లో...

**జకర్యాస్ టానీ ఫోమస్**
జ్ఞాపకార్థ కూటమి వివరాలు 8 లో...
క్రైస్తవనాడు వివరణ 6 లో...

**అనుకున్నదే అయినది!**




పార్టీ గుర్తుగా రైల్ ఇంజిన్‌ను సుప్రీం ద్వారా ఖరారు! చిరు పిఆర్పీకి గుర్తులేదని విమర్శించిన వారికి దీంతో జవాబిచ్చినట్లైంది.



ప్రచారయాత్ర మధ్యలో ముగించి హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో జూనియర్ ఎన్.టి.ఆర్.కు యాక్సిడెంట్. పెద్ద ప్రమాదమేమి లేదన్న డాక్టర్లు. మూడు లేక నాలుగు వారాలు విశ్రాంతి చాలన్నారు. ఇక ప్రచారానికి బ్రేకేసినట్లే!

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**




(మొదటిపేజీ తరువాయి)

గూర్చి కలిగియున్న ఆసక్తి మనలను కూడా ఆశ్చర్య చకితులను చేయాలి.

ఎందుకంటే పన్నెండేండ్ల వయసులో మనమెలా జీవించామో, ఇప్పుడు అదే వయస్సు గల మనపిల్లలు ఎలా జీవిస్తున్నారో దేవునియందు ఎంతటి ఆసక్తి కలిగివుంటున్నారో మనకు తెలుసు. అందుకే ఆయన కీర్తనీయుడు. యేసుక్రీస్తు బాల్యంనుండి యవ్వనం వరకూ తల్లిదండ్రులకు లోబడి జీవించి, యూదుల ధర్మశాస్త్రం ప్రకారం ఆయన తన ముప్పదేండ్ల వయసు నందు పరలోకపు తండ్రిని ప్రకటించుట మొదలుపెట్టి, కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో దేవుని గూర్చి చేయవలసిన కార్యాలు సంపూర్ణంగా ముగించి మనకు మాదిరి చూపారు. ఇప్పుడైతే మనకు యూదులకున్నటువంటి ఆచారాలు లేవు. పిలువబడిన మనందరం ఆయనను ప్రకటింపబద్ధులం.

ఆయన కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో చేసిన పరిచర్య ఇప్పటికిని నిలిచి ఉంది. మనందరకును తెలియబడింది. యుగాంతం వరకు నిలిచే ఉంటుందనుటలో సందేహం లేదు! అనేకులకు తెలియజేయబడుతూ ఆయనకు శిష్యులుగా (క్రైస్తవులుగా) మారుస్తుంది. మూడున్నర సంవత్సరాలు సువార్తకే అంతటి శక్తి ఎలా వచ్చింది? ఆలోచించండి! ప్రభువైన యేసుక్రీస్తు దేవుని (తండ్రిని) ప్రేమించారుకాబట్టి. పరలోకపు తండ్రి చిత్తాన్ని లోకానికి బయలుపరిచారు కాబట్టి. దేవుని ఉన్నతత్వాన్ని, శ్రేష్టత్వాన్ని తన బ్రతుకు కాలంలో తన శరీరంలో నెరవేర్చారు. మానవ శరీరాకారంలో దేవుని ఉన్నతత్వాన్ని లోకానికి బయలుపరుచుటచే ఆయన కీర్తనీయుడు.

★ దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగా క్రీస్తునందు నివసించు చున్నది.

ప్రియులారా లోకంలో జీవిత చరిత్ర వ్రాయబడి, అద్భుతంగా జీవించిన వారిలో యేసుక్రీస్తుకు ఉన్న స్థానం అత్యున్నతమైనదని మనమెల్లప్పుడు గుర్తించుకోవాలి. ఆయన జీవన విధానం అప్పటి నుండి ఇప్పటి వరకు అనేకులకు ఆశ్చర్యమే. లోకులలో అనేకులు ప్రభుచరిత్ర పూర్తిగా తెలియని వారు కూడా ఆయనను అభిమానిస్తారు, గౌరవిస్తారు. కానీ క్రైస్తవులమైన మనవలననే అనేక చోట్ల ఆయన నామము దూషింపబడుట విచారకరం. అలా జరుగుటకు కారణం క్రైస్తవులలో కొందరు బైబిలు చదివి గ్రహించకపోవుటేనన్న లేఖన పండితుల మాట ఎంతైనా నమ్మదగిందే. ఈ *రోజులలో అనేక క్రైస్తవ కుటుంబాలు ఆదివారం ఆరాధనలకు, తరువాత దినాలలో కూటములు, సభలకు వెళ్ళి అదే తమజీవితాలకు చాలు అనే ధోరణిలో ఉంటున్నాయి.* బైబిలు దేవుని వాక్యమని, ఆ వాక్యమే శరీరధారియైన యేసుక్రీస్తుని తెలిసిన మనమే బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా చదివి తెలుసుకొనుటకు ఇష్టపడుతున్నామా? లేదా? మనకై మనం వేసుకోవాల్సిన *ప్రశ్న అని నేను మీకు ప్రత్యేకంగా తెలియజేయనవసరంలేదు.* అలాంటివారు లేఖనాల్లో ఆసక్తి గల క్రైస్తవ విశ్వాసులకు ఎన్నిసార్లో ఎదురైయ్యే ఉంటారు. బైబిలు తెలిసిన బోధకుల యొద్దకు వెళ్ళి నేర్చుకొనుటకు వారు కనీసం ఇష్టపడనివారుగా ఉంటారు. *వారు విశ్వాసుల ఇళ్ళలో అన్నిరకాల మాటలు ఆడుతారు, కాని బైబిలు గూర్చి మాత్రం మాట్లాడేది బహుతక్కువ.* బైబిలు సెమినార్లకు వెళ్ళి నేర్చుకోవాలనే ఆశ వారిలో కనీసం కనపడదు. అటువంటివారు ఇదిచదివిన తరువాతైనా బైబిలు నేర్చుకొనుటకు ఆసక్తి చూపుట వారికి మేలు చేస్తుంది. *బైబిలు నేర్చుకొనుట అంటే ప్రభువైన యేసుక్రీస్తును మరెక్కువగా ఎరుగుటయే.* ఆ విధంగా తలంచి వారందరూ వారికంటే జ్ఞానులైన వారి యొద్దకు వెళ్ళి, వారి అనుభవజ్ఞానంతో కూడిన బైబిలు విశ్లేషణలు తెలుసుకుంటూ క్రీస్తునందు ఎదుగుట వారికి ఆశీర్వాదకరము. అలా అందరూ ఒకరినొకరు సన్మానించుకొంటూ యేసుక్రీస్తును గూర్చి ప్రకటిస్తే ఆయన సర్వలోకముచే "కీర్తనీయునిగా" ఘనపరచ బడుదురనుటలో సందేహమేల?! అలా అందరిచే ఆయనను కీర్తించునట్లు క్రైస్తవులుండాలి. అప్పుడే యేసు క్రీస్తుని గూర్చి

★ **స్తుతికీర్తనలను బట్టి నీవు పూజ్యుడవు**

అనేవాక్యం మన బ్రతుకు కాలంలో ఆయన విషయంలో నెరవేర్చిన వారమవుతాము. మన సువార్త వలన అందరును ఆయనను కీర్తిస్తే

★ **ఆయన కీర్తి గానము చేసిరి**

అనే వాక్యం నెరవేరుతుంది. అలా ప్రవచనాలు సంపూర్ణమైనవిగా కనబడేట్లు మనజీవితాలను మలచుకుందాము. మన జీవనయాత్ర భూమిపై ముగిసేలోపే ఆయనను అందరు కీర్తించే కీర్తనీయునిగా చూడాలనే ఆశ ప్రతి క్రైస్తవునిలో ఉండాలని ఆశించుట క్రైస్తవ లక్ష్యం కావాలి. మనందరము కూడి ఆయనను కీర్తిస్తూ జీవితాలను ముగించుకుందాము. అందరిచే ఆయన కీర్తించబడాలని కోరుకుంటూ దేవుని ప్రార్థిద్దాం!

★ **యెహోవా (ఉన్నవాడు లేక మనందరకును తండ్రియైనదేవుడు) గొప్పవాడును "బహుకీర్తనీయుడు నైయున్నాడు"**

- ఆమెన్ (అట్లవునుగాక)

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

## టిక్కెట్ల పంపిణీలో క్రైస్తవనాయకులకు వై.యస్.అన్యాయం చేసారా?

అవుననే అంటున్నారు విశ్వాసులు, కాపర్లు. వివరాల్లోకెళ్తే..... మాజీ మంత్రులు కోనేరు రంగారావు, మారెప్ప, గొల్లపల్లి సూర్యారావులకు మరలా పోటీ చేసే అవకాశం దక్కలేదు. దానిక్కారణమేంటో?! ఎవరికి నచ్చిన విధంగా వారు విశ్లేషిస్తున్నారు. ఇక గొల్లపల్లి, మారెప్పలైతే వై.యస్. పై విమర్శలే చేస్తున్నారు. ఇక కోనేరు రంగారావు తనకు లేకున్నా తన వారికైనా టికెట్లు ఇప్పించుకోలేక పోయారని చెబుతున్నారు. ఐదేళ్లూ మినిష్టర్లైన వీరినే ప్రక్కన పెట్టగలిగినంత రాజకీయ చతురత వైయస్‌ది. గెలుపు గుర్రాలకే మా టిక్కెట్టు అని వై.యస్. ముందే చెప్పారు. అంటే వీరు ఓడిపోతారనేగా పరోక్ష భావన. కోనేరు. రంగారావు పెద్దరికం, మారెప్ప నోటిదురుసుతో ప్రతిపక్షాల విమర్శలకు సమాధానమిస్తూ వై.యస్.ను వెనుకేసుకొచ్చిన వైనం వారిని పార్టీ టిక్కెట్టు పొందుటకు అర్హత కల్పింపలేకపోయాయి. ఇక గొల్లపల్లి సూర్యారావుదీ అదే బాట. ఏదైతేనేం క్రైస్తవనాయకులైన వీరి ముగ్గురూ మంత్రులు గానే వైయస్ ప్రభుత్వంలో చేసారు. అయినా తమ ఉనికిని కాపాడుకోలేకపోయారు. మనకీ ముగ్గురుపైనే మినిష్టర్లున్నారు అన్న భరోసా క్రైస్తవులకు మిగల్లేదు. టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన వ్యతిరేకత చూపించుట ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నించు క్రైస్తవులూ ఉన్నారు. అయితే ఎవరైనా గమనించాల్సింది బైబిలు ప్రకారం ఒకటుంది. అదేదనగా... దేవునికి చర్చిలు నిర్మించుట... సువార్త చేయు పెద్దల వందిమాగదుల సభలకు హాజరై ఉన్నత స్థానాల్లో కూర్చొనుట... తమ నాయకున్నే పొగడుటకు అత్యధికంగా ప్రయాపడుట ఇత్యాది సేవలు దేవుని ఆశీర్వాదానికి నోచుకోవు. కుటుంబాలను కట్టుట..... సువార్త చేయువారు చిన్న వారైనా పెద్దవారైనా తేడా చూపక సమయానుకూలాన్ని బట్టి హాజరై బలపర్చుట...యేసుకంటే హృదయంలో ఎవ్వరికీ చోటివ్వకుండుట యేసుని ప్రకటించుట, యేసుని మాత్రమే సంపూర్ణునిగా తలంచుట చేయాలన్నది బైబిలు పండితుల మాట. ఆ మాటాలను ఆచరణలో పెట్టే వారికి ఆయన ఏమేలును చేయకమానడని చెబుతున్న లేఖన పండుతుల బైబిల్ మాట నమ్మదగిందే. అది వినుట అందరికీ శ్రేయస్కరం. ఈ విషయాన్ని గూర్చి క్రైస్తవ పెద్దలు, వృద్ధులు సహితం చెబుతున్నారు. వైయస్. ఆలోచనా విధానం ఎలా పనియేస్తుందో తెలియాలంటే ఇంకో నెలనాళ్లు అగాలి మరి! (గొల్లపల్లి సూర్యారావు తెలుగుదేశంలో చేరిపోవుట కొసమెరుపు.) ఎలక్షన్ వివరాలు క్రైస్తవనాడులో వస్తునే ఉంటాయి. చదవండి.


క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**ప్రకటనదారులకు మరియు చందాదారులకు**

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

**ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116**

**మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.**

**మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.**

**మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో ఉచితంగా ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.**

సంవత్సర చందా : రూ. 200/-* అర్థసంవత్సర చందా : రూ. 100/-*


Address : Editor, **CHRISTAVANAADU,** 3-178, 5th Lane, Adarshnagar, Visakhapatnam-530 040.
Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.


**క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.**

**గమనిక:** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి

**లోకోక్తి** రాజ్యరక్షణకు, శాంతి భద్రతలను కాపాడుటకు 'రాజు' పాటించే మార్గాలు ఎటువంటివైనా సమర్థనీయాలే - మాకియావెల్లి

## విశాఖలో డా. కె.ఎ.పాల్ ప్రజాశాంతి పార్టీ కార్యాలయం లేనట్టే!

అప్పటికప్పుడు ఫ్లెక్సీలతో ప్రారంభించిన కార్యాలయం విశాఖలో ఇప్పుడెవరికి కనబడట్లే. బేతేలు అసెంబ్లి నాయకుడు దివంగత గండి ఇశ్రాయేలు కుమారుడైన లూక్‌బాబు ఆధ్వర్యంలో నడపబడే చర్చిలో కార్యాలయాన్ని డా. కె.ఎ.పాల్ ప్రారంభించారు. ఈ ప్రాంతంలో పార్టీ కార్యకలాపాలు చూసేందుకు ఏర్పాటు చేయబడినదని డా. కె.ఎ.పాల్ నాడు చెప్పారు. కాని కార్యాలయం నాటి నుండి నేటి వరకు మూతపడే ఉంది. పట్టించుకునే నాధుడే లేడు. స్థానిక సంఘ పెద్దనడిగితే సరియైన సమాధానమే రాదు. ఆంధ్రాలో రెండో నగరంగా భావించే విశాఖ కార్యాలయ పరిస్థితే ఈ విధంగా ఉంటే మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఎరుగవచ్చని అనేక మంది చర్చిస్తున్నారు. కొందరైతే పాస్టర్లు కె.ఎ. పాల్‌ని మభ్యపెట్టి ధనం గుంజుకొనుటకే ఇలాంటి ఏర్పాట్లు చేస్తున్నారని చెప్తున్నారు. ప్రారంభోత్సవం నాడు జరిగిన తంతు చూస్తే ఎవరికైనా ఈ మాటలు నిజమనిపిస్తాయి. పాస్టర్ లూక్‌బాబు తన చర్చికి అంటే డా.కె.ఎ.పాల్ ప్రజాశాంతి కార్యాల యానికి జాతీయ రహదారిపై అప్పటికప్పుడు దారి ఏర్పరిచారు. కె.ఎ.పాల్ ఇలా వెళ్లారు దారి మూసివేయబడింది. నాలుగైదు రోజుల తర్వాత కార్యాలయమే మూసి వేయబడిందని అక్కడికి వెళ్లిన వారు చెప్తున్నారు. పాస్టర్ లూక్‌బాబు కార్యాలయం కోసం, హాజరైన వారికి, కాపర్లకు ఇచ్చేందుకని కె.ఎ.పాల్ దగ్గర బాగానే దండుకున్నారని వినికిడి. చర్చిని రాజకీయ పార్టీ కార్యాలయంగా మార్చుట ఎంతవరకు న్యాయమని అనేక మంది క్రైస్తవులు ప్రశ్నిస్తున్నారు. కె.ఎ.పాల్ అనుచరులు ఆ మాటలు విన్పించుకున్నా మోసపోయేవారు కాదని ఇప్పుడు అనేకమంది చర్చించుకుంటున్నారు. కె.ఎ.పాల్ ఇకపైనైనా అలా మోసపోకూడదని దైవ సేవైనా, దేశ సేవైనా వివేకం కలిగి చేయాలని చెప్తున్నారు. ఇకపైనైనా డా. కె.ఎ.పాల్ జాగ్రత్త పడగలరని మేము ఆశిస్తున్నామని భక్తిపరులైన క్రైస్తవులు మరియు డా.కె.ఎ.పాల్ అభిమానులు కూడా భావిస్తున్నారు. లూక్‌బాబు వివరణ కోసం నాటి నుండి సంప్రదిస్తూనే ఉన్నాం. ఇప్పటికి జవాబు లేదు. స్థానిక కాపరిని అడిగితే లూక్ బాబుకు కార్యాల యానికి సంబంధం లేదని మాత్రమే చెప్తున్నారు. దీనిపై ఆయన వివరణ ఇస్తే ప్రచురిం చగలం


పార్టీకార్యాలయం ప్రారంభంనాటి దృశ్యం

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి:3 సంచిక:15 16-31 మార్చి, 2009

# ఉపకారులం!

ఉపకారం ఎన్నో విధాలుగా చేస్తుంటాం. చేసేదేదైనా నలుగురూ ఆచరించేట్లుండాలన్నదే ప్రాముఖ్యం. అలా లేని ఉపకారాలు ఎవరు ఎన్ని చేసినా ఏంప్రయోజనం? ఆలోచించండి! మనం చేసే ఉపకారం ఎదుటి వారికి తెలిసేట్లు చేయకూడదన్నది సాతాను తంత్రం! జాగ్రత్త సుమా. మీరు ఆ తంత్రంలో పడిపోయారంటే మీ జ్ఞాపకాలేవీ భూమిపై మిగులుట బహుకష్టం. ఒక రకంగా చెప్పాలంటే మిగలవనే చెప్పాలి. మనం చేసే ఉపకారాలు దేవునికి తెలిస్తేచాలు, ఇంకెవరికీ తెలియక్కర్లే కదా బ్రదర్ అనకండి. అలా మీరంటే మీరు సాతాను పన్నిన తంత్రంలో నూటికి నూరుపాళ్ళూ పడినట్లే. లోకం మిమ్మును అలా మభ్యపెట్టొచ్చుగాక. కానీ మీరు నమ్మాల్సింది లేఖనాన్ని అని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. యెహోవా అందరికి 'ఉపకారి' అని లేఖనం చెబుతుంది, స్పష్టంగా కనబడుతుంది. అందు ఏ రహస్యం లేదు. రహస్యమైతే రాయబడకయేపోను. దేవుడే తాను అందరికీ ఉపకారినని బయల్పరచుకొన్నారు. *దేవునిని మాదిరిగా తీసుకోవాల్సిన మనం లోకాన్ని మాదిరిగా తీసుకొనుట లేఖనాన్ని తృణీకరించుటయే కాగలదు.* మనం చేయు ఉపకారాలను బయల్పరుస్తూ చేయాల్సిందే. అది అందరు ఎరగాల్సిందే. తద్వారా మరెందరో అలాగున చేయుటకు పురిగొల్పబడాలి. అదే దేవుని చిత్తం! అందును బట్టియే దేవునికి మనద్వారా మహిమ. మనం చేయు ఉపకారాలను లోకానికి కనబడకుండా కప్పెట్టుటయే సాతాను తంత్రమని గ్రహించండి. అందువల్ల సాతానుకేం లాభం? అని మీరు అనుకోకండి. దానివల్ల మనలోనున్న దేవుని ప్రేమ, మాదిరి జీవితం లోకానికి కన్పించక మరుగవుతుంది. అందువల్ల మనద్వారా జరిగే దేవుని పరిచర్య ఎంత ఘనమైనదో ఇతరులకు తెలిసే అవకాశం ఉండదు. అది సాతానుకు బహులాభము. ఒకరికొకరం ఉపకారాలు చేయకుండునట్లు సాతాను బోధయే "మీ సేవ రహస్యం?! మీ ఉపకారాలు రహస్యం?!". క్రీస్తు సహోదరులంగా మనం ఒకరికొకరం సహకరించుకుంటూ క్రీస్తును ప్రకటస్తున్న మనలో అనేకులకు లేఖనాలను అర్థంకాకుండా గుడ్డితనం కలుగజేస్తున్నాడు సాతాను. ఇప్పుడాలోచించండి ప్రియులారా! మన ముందుతరం వారెందరో క్రీస్తుమాట చొప్పున అనేక సేవాపరిచర్యలు చేసి వాటిని తమకు సాక్ష్యాలుగా భూమిపై మిగిల్చివెళ్ళారు. వారి పరిచర్యలే ప్రభువెదుట మన మరణాంతరం మనపై సాక్ష్యం పలికి పరలోకానికి క్రైస్తవుల్లో ఎందరినో అర్హతలేనివారినిగా మార్చగలవు! జాగ్రత్త సుమా.

ఉపకారములు బహిరంగంగానే అందరికి తెలిసేట్లు చేయాలని మీకు అర్థమైందనే నా నమ్మకం. ఆలాగున చేయని వారందరూ క్రీస్తుసేవ బలంగా పరిపరివిధాల విస్తరించుటకు ఆటంకులైన వారేనని లేఖనాల్లో అనుభవమున్న పండితులు చెబుతుంటారు. మీరు సేవకొరకు చేసే ఎట్టి ఉపకారమైన బహిరంగంగానే చేయాలని ఆశిస్తున్నాం. మీరూ ఓసారి ఆలోచించండి.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

## లోకోక్తులు

ప్రేమ ఉన్న చోటనే జీవితం ఉంటుంది. ద్వేషం ఉన్న చోట నాశనం తప్పదు. -గాంధీజీ.

విధ్యార్థులకు ఎలా ఆలోచించాలో నేర్పించాలి కానీ, ఏం ఆలోచించాలో నేర్పకూడదు.-సిడ్నీ షుగర్‌మాన్

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

బైబిల్ × సైన్స్ 46

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

### ★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.

***సముద్రమట్టాలు పెరుగుతాయి.***

ఒక మీటర్ ఎత్తు పెరిగిన.... బంగ్లాదేశ్‌లో సగం ప్రాంతం మునిగిపోతుంది. మాల్దీవుల్లోని ద్వీపాలు సగానికిపైగా రూపుమాసిపోతాయి. సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న నగరాల్లో (ప్రపంచంలోని 15 అతిపెద్ద నగరాల్లో 13 సముద్రతీరప్రాంతాల్లోనే ఉన్నాయి) విపరీతమైన ప్రాణ నష్టం సంభవిస్తుంది.


***వాతావరణ మార్పులు***

భూగోళం వేడెక్కడం వల్ల వచ్చే దుష్పరిణామాల్లో వాతావరణ మార్పుల ప్రభావాన్ని తక్కువ అంచనా వేయలేం. అకాలవర్షాలు.... వరదలు మచ్చుకు కొన్ని నష్టాలు మాత్రమే. దీనివల్ల జరిగే సామాజిక, ఆర్థిక నష్టాలు ఊహించడం కూడా సాధ్యం కాదు భూ వాతావరణాన్ని ప్రభావితం చేయగల ధ్రువప్రాంత మంచు శకలాలు కరగిపోతూండటం, దుబాయి లాంటి ఎడారి దేశంలో వివపరితమైన మంచు కువరడం గ్లోబర్ వార్మింగ్ ప్రభావమే.

***చెలరేగే వ్యాధులు....***

వాతావరణ మార్పుల కారణంగా చల్లగా ఉన్న భూప్రాంతాలు వెడెక్కడం వల్ల వ్యాధికారక సూక్ష్మజీవులు అక్కడ వృద్ధి చెందుతాయి. ఫలితంగా వ్యాధులు విపరీతంగా ప్రబలుతాయి. సహజసిద్ధమైన రక్షణ వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ వ్యాధుల కారణంగా ఆయా ప్రాంతాల్లో విపరీతమైన ప్రాణనష్టం ఏర్పడుతుంది

***ముందు మందు... మరెన్నో***




సునామీ ఉత్పాతం మన కళ్లముందు నుంచి ఇంకా చెరిగిపోలేదు. భవిష్యత్తు లోనూ సునామీ ప్రమాదం పొంచే ఉంది. 2001లో శాస్త్రవేత్తలు జరిపిన ఒక అధ్యయనం సూపర్ సూపర్ సునామీల గురించి అంచనా వేసింది. కానరీ ద్వీపాల్లోని లాపామా అగ్నిపర్వతం పేలడం వల్ల భారీ స్థాయిలో భూమి కుంగిపోయి..... వంద మీటర్లకంటే ఎత్తైన సముద్రపు అలలు చెలరేగనున్నాయి. వీటివల్ల వాయువ్య ఆఫ్రికా సముద్రతీర ప్రాంతం మొత్తం సముద్రంలో మునిగిపోనుంది! దీని ప్రభావం అమెరికాను కూడా వదిలే అవకాశం లేదు. 10 నుంచి 25 మీటర్ల ఎత్తున్న అలలు అమెరికాలోని మియామీ, న్యూయార్క్, బోస్టన్ వంటి సముద్రతీర పట్టణాలను ముంచె8త్తనున్నాయి. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని పసిఫిక్ సముద్రంలో సంభవించే భూకంపాలు హవాయి... జాపాన్‌లకు పెనుముప్పుగా పరిణమించనున్నాయి.

సునామీలు పసిఫిక్ మహా సముద్రంలోనే వస్తాయని మనం అనుకుంటున్నాం. అయితే ఇవి ఇక్కడైనా చెలరేగవచ్చు. దక్షిణాసియాలో 1524లో మహారాష్ట్రలోని దబోల్ వద్ద సునామీ ప్రభావం నమోదైంది. ఆ తరువాత కూడా 1762లో మియన్మార్, 1819లో గుజరాత్‌లోని రాన్ ఆఫ్ కచ్‌లో, 1847లో గ్రేట్ నికోబార్ ద్వీపం వద్ద 1881లో కార్ నికోబార్ ద్వీపంలో, 1883లో క్రకటోవా అగ్గిపర్వతం బద్దలవడంతో, తాజాగా 1945లో బెలూచిస్తాన్‌లోని మెక్రాన్ తీరంలో సునామీలు సంభవించినట్లు ఆధారాలున్నాయి.

సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

**క్రైస్తవనాడు మీకు క్రమంగా రావట్లేదా?! అయితే మీ చందాలను / ప్రకటన రుసుములను వెంటనే కార్యాలయానికి పంపి రెగ్యులరైజ్ చేయించుకోవాలని తెలియజేస్తున్నాం.**

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదని గమనించండి

గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి

క్రైస్తవనాడులో ప్రచురించబడే రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

**క్రైస్తవులకో విన్నపం!** మీ సహకారం దేవునికి తెలిస్తే చాలు లోకానికి తెలియక్కర్లేదన్న భ్రమలో జీవించకండి. క్రీస్తు సేవలు బహిరంగంగానే చేయాలి. ఆ సేవలు లోకాన ఘనంగా ప్రకటించాలి, ప్రచురించబడాలి. అవి చదివిన అనేకులు పురిగొల్పబడి సేవ చేస్తారన్నది గమనించండి. తద్వారా సేవ మర్కొకువగా విస్తరించబడుతుంది.

ఇది దేవుని చిత్తం.

**మీ సేవలు సహకారాలు రహస్యమన్న బోధ సాతాను సంబంధీకులది. అది సాతాను ఎక్కుపెట్టిన అస్త్రం.**

ఆ అస్త్రానికి మీరు బలికాకూడదన్నదే మా కోరిక. దీనిపై లేఖనాపూర్వక వివరణ కావాలంటే క్రైస్తవనాడు పేపర్లు పాతవి మరియు కొత్తవి రప్పించుకొని చదవండి. అనేక ఆశ్చర్యకర నిగూఢ మర్మాలు తెలుస్తాయి. మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి -క్రైస్తవనాడు

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

## దేవుని చిత్తం కొరకు వేచియుండుట

దేవుని చిత్తం కొరకు కనిపెట్టేమనిషి ఆయన స్పష్టంగా తెలియజేసేంత వరకు ఏ నిర్ణయం తీసుకోకుండా ఆయన సన్నిధిలో కనిపెట్టాలి. ఆయన దగ్గరకు వచ్చి ఆయన చిత్తాన్ని అడిగి ఆయన దానిని బయలు పరచిన తరువాత దాని ప్రకారం నడుచుకోకుండా ఉండటం ఎంతో విషాదకర పరిణామం. ఆయన చిత్తం కోసం కనిపెట్టే వాళ్ళందరు కూడ దానిని ఆయన తెలియజేసేంతవరకు తమ ఆలోచనలన్నిటికీ అడ్డుకట్ట వేయ్యాలి. ఆయన చిత్తం ఏదైతే ఏమిలే! ముందు దానిని తెలుసుకుందాం, తరువాత మన చిత్తప్రకారం చేద్దాం అనుకునేవాళ్ళుఆయన చిత్తాన్ని కనుక్కోకపోవడమే మంచిది. కనిపెట్టుట అనే దాన్లో బయలు పరచబడుట అనే విశ్వాసముంది. బయలు పరచబడుట ఆలస్యమయినా ఖచ్చితంగా బయలు పర్చబడుతుంది.

కనిపెట్టుటలో మన అవివేకమును ఒప్పుకోవటం, పరిశుద్ధాత్మ దేవుడు తన చిత్తానుసారంగ ఆయన మార్గంలో నడిపించడానికి మన స్వంత చిత్తం అడ్డు రాకుండా ఉండే స్థితికి మనం వచ్చామనుకుంటూ కూడ మన హృదయం ఎంత మోసకరమైనదంటే అలాటి స్థితి మనకు లేకపోయినా ఉన్నదనే భ్రమ కలిగి ఉంటాము. ఇలాటి మోసకరమైన హృదయంతో దేవుని సన్నిధిలో కనిపెడతాము. అలా కనిపెట్టక పోయినట్లయితే మనము 'మాయలో' పడతాము అనుకుంటాము. ఇది మన గురించి మన అజ్ఞానపు అవగాహన. అయ్యా! నా, బుద్ధిహీనత నాకు తెలియదు. నీ జ్ఞానం తెలియదు అనే స్థితి కనిపెట్టుటకు చాల అవసరము.

బైబిల్ ఈ విధంగా చెప్తుంది. - "మనము యెహోవా పరిశుద్ధ నామమందు నమ్మిక యుంచియున్నాము. ఆయనను బట్టి మన హృదయము సంతోషించుచున్నది" - (కీర్తన 33:20) - "నా ప్రాణము దేవుని నమ్ముకొని మౌనముగా ఉన్నది. ఆయన వలన నాకు రక్షణ కలుగును." - (కీర్తన 62:1) - "నా ప్రాణమా దేవుని నమ్ముకొని మౌనముగా ఉండుము ఆయన వలననే నాకు నిరీక్షణ కలుగుచున్నది." - (కీర్తన 62:5) - "యెహోవా కొరకు నేను కనిపెట్టుకొనుచున్నాడు. నా ప్రాణము ఆయన కొరకు కనిపెట్టుకొనుచున్నది.


(ఇంకావుంది)



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్

14-03-2009న ప్రభువునందు నిద్రించిరి

★ నేను చెప్పిన మాటలను నీవు ఆలకించి, మెత్తని మనస్సు కలిగి యెహోవా సన్నిధిని దీనత్వము ధరించి, నీ బట్టలు చింపుకొని నా సన్నిధిని కన్నీళ్లు రాల్చితివి గనుక నీవు చేయు మనవిని నేను అంగీకరించియున్నాను.



100కు పైగా పుస్తక రచన గావించిన

జకర్యాస్ టానీ ఫోమమ్

★ భక్తులైన వారు తీసుకొని పోబడుచున్నారు. కీడు చూడకుండా నీతిమంతులు కొనిపోబడుచున్నారని యెవనికిని తోచదు. వారు విశ్రాంతిలో ప్రవేశించుచున్నారు

ప్రభువునందు ప్రియులైన పాఠకులకు...

విజయవంతమైన ప్రార్థనకు మార్గము రచయిత జకర్యాస్ టానీ ఫోమమ్ గారు ప్రభువునందు నిద్రించిరి. ఆయన సుమారు 500 మంది మిషనరీలను ప్రపంచ వ్యాప్తంగా పంపించారని చెప్తున్నారు. ఆయన గతేడాది ప్రపంచ శాంతి కొరకు 72 రోజుల ఉపవాస ప్రార్థనలు చేసారని తెలుస్తోంది. అలాగే ఈ ఏడాది 80 రోజుల ఉపవాస పార్థనలు చేయసంకల్పించారట. అందులో భాగంగానే 72 రోజులు దిగ్విజయంగా ప్రార్థనలు ముగిసిన తరువాత నీ ప్రార్థనలు విన్నానని ప్రభువు దగ్గర జవాబు పొందారట. తరువాత ప్రయాణంలో ఇంకా 8 రోజులు మిగిలుంటుండగానే ప్రభువునందు నిద్రించారని తెలుస్తోంది. జకర్యాస్ టానీ ఫోమమ్ గారి రచన క్రైస్తవనాడులో పాస్టర్ ఎం.ఎ.పాల్ గారు ఇవ్వగా ప్రచురించబడుతున్నాయి. విశాఖలో గొల్లలపాలెం నందుగల పెంతెకోస్తు చర్చిలో ఆయన జ్ఞాపకార్థం కూడికను ఏర్పాటు చేసారు. వీలునంత మట్టుకు అందరూ రావాలని కోరుతున్నాం. **ప్రభువు రాకడ ఆలస్యమైతే?!... దేవుని చిత్త ప్రకార పరిచర్యలతో మన జీవన యాత్ర భూమిపై చేసి ముగించుకుంటే జకర్యాస్ టానీ ఫోమమ్ గార్ని పరదైసులో చూడగలమని ఆశిస్తూ.... భౌతికంగా బాధనిపించినా ఆధ్యాత్మికంగా సంతోషిస్తూ.... - ఎడిటర్**

ఓ గొప్ప ప్రార్థనా పరుని రచన క్రైస్తవనాడులో ప్రచురించుటకు మాకిచ్చిన పాస్టర్ ఎం.ఎ.పాల్ గార్కి కృతజ్ఞతలు

రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ హక్కుల కోసం ఏర్పడిన మరో సంస్థ !

ఆల్ ఎ.పి. క్రిస్టియన్ రైట్స్

ప్రెసిడెంట్

పాస్టర్ కె. సుందరరాజు

జనరల్ సెక్రటరీ

రెవ. వి. ప్రభుకుమార్

వివరాలు ఏప్రిల్ సంచికల్లో

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16 Phones : (0891) 2715080, 2714780, 2729880, 6455880, Mobile : 9346668023, 9347088997

బహిరంగ సభల్లోను, ఫెలోషిప్‌ల్లోను, కూటముల్లోను, టీ.వి.ల్లోను.....

# దుర్బోధలు బోధిస్తున్న ప్రసంగీకులకు చెక్ పెట్టనున్న క్రైస్తవనాడు

**లేఖనాల్లోనున్న దైవోద్దేశాలు** క్రైస్తవనాడు పాఠకుల కోసం ప్రత్యేకం! త్వరలో...

అపూర్వం ! అద్భుతం!! అనబడే విధంగా సంభ్రమాశ్చార్యాల్లో మిమ్మల్ని ముంచెత్తుతూ దేవునిలో బలంగా ఎదిగేందుకు 'క్రైస్తవనాడు' ఎడిటర్ వై. కనకరాజు కలం నుండి జాలువారే ధారావాహిక శీర్షికే

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా''

❑ మీలో అనేకులు ఇంతకు ముందు ఎరుగని లేఖన నిగూఢ మర్మాలు ❑ ఔనా! అని ఆశ్చర్యపరిచే అంశాలు ❑ లేఖనం ఇంతస్పష్టంగా వివరిస్తుంటే ఇన్నాళ్లు ఎందుకు గ్రహించలేక పోయామని మీ కన్పించక మానదు. ❑ మూస బోధల్లో మిమ్మల్ని మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకొంటున్న వారి ఆటలు ఇక సాగవని మీరే చెబుతారు. ❑ దుర్బోధకులను అడ్డగించి సరియైన మార్గాన నడిపించే మార్గదర్శకులుగా మీరే అవుతారు. ❑ పనిలో పనిగా అనేక దుర్బోధకులు వారు వ్రాసిన పుస్తకాలలోను వారు చేస్తున్న ప్రసంగాలు (సభల్లోనైనా లేక టీ.వి.ల్లోనైనా) లేఖన వెలుగులో అవి ఎంతవరకు నిజమోనన్న వివరణలూ వస్తాయి. వారి వారి పేర్లతో సహా సంపూర్ణ వివరాలిస్తూ ఆయా రచనలు సాగుతాయి. బట్టబయలు కాబోతున్న దుర్బోధకుల ఆట కట్టించండి. తద్వారా దేవునిలో మీరు ఎంత ఎదిగారో లోకానికి కన్పరచుకోండి! దేవునిలో అత్యధిక మహిమను పొందండి!! అనేకులకు ఆ మహిమను పొందేవారిగా చేయండి!!!

మీ సందేహాలు మాకు ఉత్తరాల ద్వారా పంచుకోండి. జవాబులు క్రైస్తవనాడు ద్వారా పొందండి. మీ ఫోటో, అడ్రసు, ఫోన్ నెంబరు తప్పక పంపండి. ఈ ఆర్టికల్ ప్రారంభించమని ఎప్పటినుండో అనేక మంది సహోదరులు నన్ను కోరుతున్నారు. తగిన సమయంలో దేవుడే మొదలు పెట్టిస్తాడు బ్రదర్ అంటూ వారికి చెప్పేవాడిని. ఇప్పుడు మొదలు పెట్టిస్తున్నందుకు దేవునికి స్తోత్రం.

**శ్రమదినాల్లోనున్నామా?** ఉన్నామనే చెబుతున్న బోధకుల్లో కొందరి పేర్లను వీలైతే వారి ఫోటోలతో సహా వివరిస్తాం. క్రైస్తవులు ప్రతీయేడు ఈ సమయంలో శ్రమదినాల్లో ఉంటారని లేక ఉండాలని బోధిస్తున్న వారి బోధను గూర్చి 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా!?!' చదివి లేఖనాలకు లోబడి బలపడండి. దుర్బోధకులను ఖండించండి!

**ఎన్నికల సిత్రాలు** క్రైస్తవనాయకులు - రాజకీయాలు



## ప్రతీనెల విశాఖలో...

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** ప్రసంగాలు !

ఆఖరి శనివారం


**కళాభారతి ఆడిటోరియం**

మద్దిలపాలెం

సా॥ 6 గం॥ల నుండి

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి !!

## మరనాత వేద పాఠశాల - విశాఖ



**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**

తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది. పనివారు ఎంత మంది ఉన్నా చేయవలసిన పని ఎంతో మిగిలి ఉంది.

సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండు దశాబ్దాలకు పైగా **మరనాత వేదపాఠశాల** యువతను సేవ, వాక్య తర్ఫీదులో దైవ సేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది. దైవజనులు **శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో** ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో శిక్షణ అందివ్వబడుచున్నది.

**నిర్వహించు కోర్సు :** 1 ) Diploma in Biblical Studies (D.B.S)
రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th)
మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**ఈ కోర్సుకు అర్హతలు :** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు .

**భోజనము, వసతి :** ఉచితం — స్త్రీలకు ప్రత్యేక వసతి.

**బోధనా భాష :** తెలుగు

వేద విద్యలో భాగంగా ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.

వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

ఏప్రియల్ 20 నుండి మే30 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

**ప్రారంభ తేది : జూన్ చివరి వారంలో, 2009**



వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
డోర్.నెం. 50-1-61/3 అల్లూరి సీతారామరాజు నగర్, సీతమ్మధార,
విశాఖపట్నం - 530 013. 9949590555,(0891) 2793296

శుభవార్త టి.వి. ఛానల్‌లో

## అద్దంకి రంజిత్ ఓఫీర్

# గ్రహాంతర వాసులున్నారు

అని బోధించారు. లేఖనాల వెలుగులో అదెంత వరకు నిజమో ఆలోచించాలి. క్రైస్తవనాడు వివరణ మే మొదటి సంచికలో.... తప్పక చదవండి. లేఖనాలను పరీక్షించి వాక్యంలో బలపడండి. అనేకులకు తెలియపర్చండి -ఎడిటర్

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- "1879'' సం లో ఎడిసన్ ఎలక్ట్రాన్ బల్బు కనుగొన్నాడు.
- ఎలక్ట్రాన్ బల్బు "హీలియం, ఆర్గాన్'' వాయువులలో నింపి ఉంటుంది.
- విద్యుచ్ఛక్తి ఉష్ణశక్తిగా "విధ్యునిరోధం'' వలన మారుతుంది.
- ఒకతీగ యొక్క నిరోధం "పొడవు, మందంపై'' ఆధారపడి ఉంటుంది.
- ప్రాథమిక ఘట్టాన్ని మొట్టమొదటి నిర్మించినది'వోల్టా' అను శాస్త్రజ్ఞుడు.
- రేడియోలో, టార్చిలైటులో, ఉపయోగించే ఘతాలు "అనార్ధఘటాలు'.
- జింకు ఎలక్ట్రోడు "ఆమ్లంలో''చర్య జరపడం ద్వారా రుణావేశాన్ని పొందుతుంది.

### రాజ్యాంగం

- ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వివాదాల్ని సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.
- మౌంట్ బాటెన్ పథకం ఆధారంగా ఇండియన్ యూనియన్, పాకిస్థాన్ రాజ్యాలు విభజితమయ్యాయి.
- ఐవర్ జెన్నింగ్స్ భారతరాజ్యాంగాన్ని సధీర్ఘమైంది విస్తృతమైంది అన్నారు.
- వల్లభాయి పటేల్ స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసారు.

### చరిత్ర

- జహాంగీర్ ఆస్థానానికి ఇంగ్లాండ్ రాజు మొదటి జేమ్స్ తరపున రాయభారిగా వచ్చినది విలియమ్‌హాకీన్స్
- ఎత్తైన స్థంభం కుతుబ్ మీనార్
  జహాంగీర్ ఆస్థానమందున్న ప్రముఖ చిత్రకారులు మన్సూర్,
- మహమ్మద్ మురాద్, మహమ్మద్ నదీర్
  ఔరంగజేబు రచించిన గ్రంథం రభిత్-ఇ-ఆలంఫీర్
- శివాజీ గురువు 'దాదాజీ ఖాండదేవ్'.

### జి.కె.

- యుఎఇ రాజధాని అబుదాబి
- ప్రపంచంలోనే అతిపురాతన సంస్థ అసోసియేటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా
- మానసిక విశ్లేషకుడైన సిగ్మండ్ ఫ్రాయిడ్ ఆస్ట్రియా దేశస్తుడు
- రెడ్‌బుక్ సూక్తుల సంకలన రచయిత, ఒకనాటి చైనా కమ్యునిస్టుపార్టి అధినేత మావోసేటుంగ్
- సబ్‌మెరైన్‌ను కనుగొన్నది డేవిడ్ బుష్నల్
- థామస్ అల్వా ఎడిషన్ మూవిప్రొజక్టర్‌ని కనుగొన్నాడు

**లోకోక్తి**
ప్రశ్నించడం ఆపేయడం అంటే మూర్ఖుని ముద్ర దాల్చడమే.

## క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ , లతా హాస్పిటల్ ప్రక్కసందులో, పాత గాజువాక-26.

**మా వద్ద :** అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019
సెల్ : 9705340622

బైబిల్ ప్రామాణికంగా ఎడిటర్ కలం నుండి అనేక లేఖన మర్మాలను లోకంలో జరుగుతున్న వాటితో సరిపోలుస్తూ వివరించబడుతున్న సంచలనాత్మక వివరణలు...

## తండ్రియైన దేవుని ప్రేమ మన ప్రభువైన యేసుక్రీస్తుకృప పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసం మాకు తోడుండగా... "క్రైస్తవనాడు విజయాలకేం కొదువ"



దేవునిలో నా జతపనివారలు, క్రీస్తునందు సహోదరులు, క్రైస్తవనాడు పాఠకులందరిదీ విజయం

★ దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానమును యేసుక్రీస్తునందు వెల్లడి పరుచుటకు మా హృదయములలో ప్రకాశించెను. మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని క్రీస్తుయేసును గూర్చి-ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి- యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.

**దేవునికే మహిమ**

పై వాక్యం మా యెడల ముమ్మాటికి నిజమని నిశ్చయంగా చెప్తున్నాం. పరిచారకులంగానే మమ్మల్ని మేం భావిస్తున్నాం. కాబట్టే ఎవరు ఎప్పుడు పిలిచినా పలుకుతున్నాం. అవకాశమున్నా లేకున్నా కలిసేందుకు ప్రయత్నిస్తున్నాం. అనేకుల్ని కలుస్తున్నాం. కుటుంబం యావత్తూ సేవకై ఇష్టపడి కష్టపడుతున్నాం. వచ్చినదేదైనా.... ప్రభువు సేవలోనే సద్వినియోగపరుస్తూ తరిస్తున్నాం. మా వెనుక మాట్లాడుకొనే వారి మాటల్ని మా చేతల్తో అనగా పరిచర్య రూపాన చూపి దేవుని ఆశీర్వాదానికి నోచుకొంటున్నాం.

— అందుకు దేవునికి స్తోత్రం

## క్రైస్తవనాడుపై అభిప్రాయాలు...



**పాస్టర్ మాదం భాస్కర్**
**దేవుని ప్రేమ సహవాస సంఘం**
**కడపజిల్లా**

ప్రభువు కృపతో దిగ్విజయంగా నడుస్తున్న 'క్రైస్తవనాడు' పక్షపత్రిక పాఠకులకు, ఎడిటర్ వై.కె.రాజుకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలుపుటకు నేను, నా కుటుంబము సంతోషిస్తున్నాము.

బైబిల్‌లీగ్‌వారు నిర్వహించిన ఒక కార్యక్రమం ద్వారా ఈ పత్రిక నాకు పరిచయమైంది. మొదటిసంచిక చదివి ఎడిటర్ సేవాభారాన్ని బట్టి క్రీస్తు సాక్షిగా నేను గర్వపడ్డాను. వెంటనే ఒక క్రైస్తవపత్రిక ఎలా ఉండాలో క్షుణ్ణంగా ఒక కవిత రూపంలో ఎడిటర్‌కు తెలియజేశాను. తరువాత క్రమేణా కొన్ని కవితలు, ప్రసంగాలు అందులో వ్రాయుటకు, అనేకుల ఆత్మీయాభివృద్ధికై నా వంతు సాహిత్య సేవనందించుటకు, పరిచర్యకు సహకరించుటకు దేవుడు నాకిచ్చిన అవకాశాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

<u>'క్రైస్తవనాడు'లో వస్తోన్న కొన్ని అంశాలు చూస్తే విమర్శించుటకు అవకాశమిచ్చినట్లున్నాయి గాని అందులోనే లోతైన అర్థం, సారాంశము దాగివున్నాయనే విషయాన్ని పాఠకులు, విమర్శకులు గమనించాలి. హెడ్ లైన్ చూడగానే దయచేసి ఎవరూ అపార్థం చేసుకోకూడదు. ఎందుకంటే ఎడిటర్ గారు బాహాటంగా చూచుటకు కఠినంగా కనపడవచ్చు అయితే అంతరంగములో ఆయన ఆత్మీయానుభవం గలవారు. గతంలో వారితోనూ, వారి కుటుంబంతోనూ కలసి తిరిగి పరిచర్యలో పాల్గొని నేనిస్తున్న సాక్ష్యమిది. ఏమి లేకున్నా అన్నిటిని దేవుడు సమకూరుస్తాడు</u> అనే విశ్వాసంతో ముందడుగు వేసి ఈ పత్రికను నడుపుట దేవునికే ఘనత. రాష్ట్రమంతా ఈ పత్రిక ఇలాగే మరింత విస్తరించి దేవున్ని మహిమపరచాలని కోరుచున్నాను. అనేకులు దేవుని గురించిన సత్యాన్ని తెలుసుకుని ఇహమందు పరమందు ధన్యులు కావాలని దైవసేవకుడిగా ఆశీర్వదిస్తూ ప్రభువును ప్రార్థిస్తున్నాను.

## ★ క్రీస్తునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింసపొందుదురు ★ అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు

### మొదటి భాగం

ప్రభువునందు ప్రియులకు క్రైస్తవనాడు విజయాలకేం కొదువ? శీర్షిక మిమ్మల్నెంతో అలరిస్తూ ప్రభువునందు బలపరుస్తుందని మీరు తెలియజేస్తుంటే నేనెంతో ఆనందిస్తూ ప్రభువును మహిమపరుస్తూ కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తుంటాను. క్రైస్తవనాడు మొదలైనప్పటినుండి ఇప్పటి వరకూ నాకెన్నో శోధనలు! అయినా ప్రభువును బట్టి సహిస్తూ జయిస్తూ బలపడ్తూ ముందుకే సాగు తున్నాను. నాకట్టి మనో బలాన్నిస్తున్న దేవదేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు. "లోకంలో" బహుచిన్న వాడనైననూ అనుభవ జ్ఞానంలో ప్రభువు నన్ను నడుపుతున్న విధానాన్ని బట్టి నేను మీ ముందుకిలా రాగల్గు తున్నానని నా విశ్వాసం.

మనలో ఎవరైనా ఏ విధమైన అభివృద్ధి చెందినా ఆ అభివృద్ధి క్రమక్రమంగా ఉంటుందని దేవుని వాక్యంలో చూడగలం. అందువల్ల మనలో ఎవరి అభివృద్ధైనా క్రమ క్రమంగానే ఉండాలి, ఉంటుంది కూడా. అందువల్ల దైవ చిత్తాను సారంగా ఎదుగుతున్న వారి అభివృద్ధి క్రమక్రమంగానే ఉంటుందని గ్రహించగలం. అంతకు మించి ఎవరైనా తక్కువ సమయం లోనే అనుకోని విధంగా "లోకంలో" అయ్యారంటే అది సాతాను దోహదంతో జరిగిందేమోనని వారు పరీక్షించు కోవాలి, గ్రహించాలి. నేడు మనకెందరో తక్కువ సమయంలోనే అనూహ్యమైన సొమ్ములతో సేవంటూ బయల్దేరి చతికిల బడినవారు కనబడ్తు న్నారు. అట్టి వారందరూ సాతాను సంబంధు లేనని లేఖనాల్లో అవగాహన కల్గిన పండితుల మాట ఎంతైనా నమ్మదగిందే! దేవుడు కష్టపడి తినమంటారు. దాంట్లో ఎంతో యధార్థతుంటుంది. **యధార్థ హృదయంగలవారు ఆయన కిష్టులు.** మోసాలు చేసి తినండి, బ్రతకండి, మెహర్బానీలు చేస్తూ విలాసంగా జీవించండని దేవుడు చెప్పరన్నది నిర్వివాదాంశం. లేఖన సత్యం. ఆయన మనందరకు తండ్రియైన దేవుడు. శరీరధారులై ఈలోకంలో మనల్ని కన్న తల్లి దండ్రులే అలా మోసాలు, దొంగతనాలు, హత్యలు, దోపిడీలు మొదలుగునవి చేసి బ్రతకమని మనకు చెప్పట్లేదు. మనము మన బిడ్డలకు చెప్పట్లేదు. అలాగని చెప్పి సోమరులుగానూ బ్రతకమనరన్నది మనకు తెలిసిందే. మరి పరలోకపు తండ్రియైన దేవుడలా చెప్తారా? చెప్పరని లేఖనాలు చెప్తున్నాయి. క్రైస్తవనాడులో వ్రాయబడుచున్న రాతలు అనేక దుర్బోధకులకు గుబులు పుట్టిస్తున్నాయని ఎందరో సహోదరులు నాకు చెబుతున్నారు. కొందరు ప్రబుద్ధులైతే క్రైస్తనాడు మేము చదువుటకు ఇష్టపడమని కూడా చెబుతున్నారట. ఎందుకలా అని వారిని ప్రశ్నిస్తే క్రైస్తవనాడు చదివితే మా మనసు గాయపడు తుందని చెబుతు న్నారట. ఇది శోచనీయమైన సంగతి. క్రైస్తవనాడు దేవుని లేఖనాలకు భిన్నంగా ఏమీ వ్రాయట్లే. లేఖనాలను సంపూర్ణంగా వివరించుటకు సంకల్పం కలిగుంది. మన బ్రతుకులెలా ఉండాలనని దేవుడు కోరుతున్నారో ఆయా ఉద్దేశాల్నే బయల్పరుస్తుంది.

ఇవ్వబడుతున్న అభిప్రాయాల్లో కొన్ని క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఇచ్చినవి. పాఠకులు గమనించాలని తెలియజేస్తున్నాం.

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

**ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!**

**★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.**

ప్రశ్న: 'క్రైస్తవనాడు విజయాలకేం కొదువ' శీర్షికలో మీరు చర్చిస్తున్న అంశాలు, లేఖన నిగూఢ మర్మాలు ఎంతో ఆనందింపజేస్తున్నాయి. ఈ శీర్షిక పాఠకులకు అందించాలన్న మీ ఆలోచనకు కారణమేంటి?

**జవాబు: శీర్షిక రూపాన మీరు భావించి అభినందించుట మాకూ సంతోషాన్నిస్తుంది. అయితే ఇందులో వ్రాయబడుచున్న వివరణలు మా యందు దేవుడు జరిగించిన కార్యాలే. వాటిని పాఠకులతో పంచుకోవాలన్న అనేక స్నేహితుల, సహోదరుల క్రీస్తునందు నాతో ఉంటున్న జతపనివారల తలంపేనన్నావిధంగా పురిగొల్పింది.**

ప్రశ్న : మీరు క్రైస్తవనాయకుల్లో ఘనులు అనుకుంటున్న వారినెందర్నో విభేదిస్తుంటారట కదా! మీకు ఎక్కడిది ఇంత ధైర్యం.

**జవాబు : మీరు విన్నది నిజమే. నాతో కొన్ని సార్లు ప్రభువు పరిచర్యలో పాల్గొన్న కొందరు కాపర్లు, స్నేహితులకు ఈ విషయం అవగతమే. కన్నులారా చూచినదే. నాకున్న ధైర్యం బైబిలే (క్రీస్తే). అందున్న లేఖనాలే. వాటి నిగూఢమర్మాలే. నేనేకాదుగాని లేఖనాలనెరిగిన అనగా దైవచిత్తానుసారంగా దేవుని ఉద్దేశాలను ఎరిగిన వారందరికి అట్టి విధమైన ధైర్యముంటుంది. లేఖనాల అవగాహనతో క్రీస్తును ఎరుగుతున్న వారికి భయమేల?! ఆలోచించండి.**

ప్రశ్న : అయితే విభేదించుటెందుకు?

**జవాబు : వారి వ్యక్తిగత విషయాలకు వారే జవాబుదారులు, కానీ క్రీస్తును గూర్చి బోధించునపుడు, పరిచర్య చేయుటయందు వారు లేఖనానుకూలంగా లేనప్పుడు ఎవరైనా విభేదించుట తప్పనిసరి. అందును బట్టియే నేను విభేదించి లేఖనాలు మీరు చెప్పినట్లు చెప్పుట లేదన్న నిజాన్ని నిరూపిస్తుంటాను. అందుకు నాకు లేఖనాలే సహాయకారణాలు.**

ప్రశ్న : ప్రముఖులైన క్రైస్తవ బోధకులు తప్పులు చెబుతారా?

**జవాబు : అందులో సందేహమేల? వారు మొదట్లో దేవుని యెడల కలిగున్న వినయవిధేయతలు రాన్రాను తగ్గుతూ ఉండుటే వారు లేఖనాల్లో తప్పులు బోధించుటకు కారణం. దేవుని యెడల మొదట మనమే స్థితిలో ఉండి ఆశీర్వాదం పొందామో అట్టి దీనస్థితిలోనే కడవరకూ ఉండాలి. లేఖనాల్లో మాత్రం దిన దినం ప్రవర్ధమానమవాలి. అందుకేమాత్రం భిన్నంగా ఉన్నా వారి కడవరి స్థితి మొదటి స్థితి కంటే దిగజార్తుంది. కాబట్టే లోకాతిశయంతో వారేమి చెప్పినా చెల్లిపోతుందనే భావనతో బోధిస్తుంటారు. అందువల్లే మన బోటి వారితో వారు మరోసారి లేఖనాల యొక్క గూఢార్థాన్ని బోధింపచేసుకొంటుంటారు. ఇది లేఖన సత్యం. అటువంటి దుర్బోధకులు, దుష్ట పరిచారకులు ఈ విషయం ఎంతవేగంగా ఎరిగి అంత వేగంగా సరిచేసుకుంటే వారికే మేలు.**

ప్రశ్న : నేడెందరో బోధకులు టి.వి. ల్లోను, బయటా ప్రసంగిస్తున్నారు. వీరందరూ అట్టి దుర్బోధకులేనా?

**జవాబు : నేను అందర్నీ ఒకే గాటన కట్టుట లేదు. లేఖనాల ప్రకారం దేవుని మనసెరిగి ఆయన ఉద్దేశాలను మాత్రమే బోధించే వారెందరో ఉన్నారు. ఇకపై మన క్రైస్తవనాడులో వారి వారి పేర్లతో సహా వారి బోధనలను వారు వ్రాసిన - పుస్తకాల్లో గల వివరణల సమీక్షలను చూడగలరు.**

ప్రశ్న : వారి పేర్లతో సహా వారు చెప్పిన లేక వ్రాసిన వాటిని ఖండించుటెంత వరకు న్యాయం? మీరలా చేయొచ్చా?

**జవాబు : అదెంత మాత్రం తప్పుకాదు. వారికి ఆ సమయంలో అర్థమైనదే ఎంతో గొప్పదిగా భావించి బోధించుటైనా, వ్రాయుటైనా చేస్తారు. వారికంటే లేఖనాలను పరిపూర్ణంగా అర్థం చేసుకొనే అవకాశం అందరికీ ఉందని ఎరగండి. అందుకు తగిన ఆసక్తి లేఖనాల నెరుగుటకు కనబరిస్తే చాలు. ఆయా బోధకులు తాము చెప్పినదే రైటన్న విషయంలో వితండవాదానికి దిగొచ్చు. అయినా నేడు విశ్వాసులేం అమాయకులు కారన్న సంగతి మనకు తెలిసిందే. లేఖనాలను ఎత్తి చూపి వివరించునపుడు తప్పుడు బోధకులు తమ బోధను మార్చుకోవాలేగాని దాన్నే నిజమని ఒప్పించుటకు ప్రయత్నించరాదు. అలా ప్రయత్నిస్తే ఆ అబద్ధమే మరనేకులకు చేరువై వారినీ తప్పు మార్గాల్లో పయనింప జేస్తుంది. అందువలనే లేఖనాలు అర్థం చేసుకొనుటకు అందరికీ అవకాశం ఉండాలన్న సదుద్దేశంతోనే నేను మరింతగా ఆయా వివరణలు లేఖనాలను బట్టి ఇవ్వ సంకల్పించాను. చదివి వివేచించండి. మీరూ పరిశీలించండి.**

## ఆర్ఫనేజ్ హోమ్స్ ( అనాథ శరణాలయం) పేరిట జరుగుతున్న సేవల వివరాలు *ఏప్రిల్ నుండి....*

*తప్పక చదవండి*



**ఇదో శరణాలయం..!! విశాఖపట్నం వెదుళ్లనరవలో ఉంది.**

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో ఇటువంటి శరణాలయాలు కనబడ్తాయి. వాటి అధిపతుల్లో కొందరు పిల్లల్ని బాగా చూస్తే మరికొందరు బాగా చూడని వారు ఉన్నారని మా దృష్టికొచ్చింది. అవకాశాన్ని బట్టి మేము ఆయా విషయాలు ప్రచురిస్తాం. మా వంతుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. ఈ విషయంలో మీరంతా సహకరించాలని ఆశిస్తున్నాం. నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ మాటే మాకు ప్రేరణ. ఇది చదివైనా శరణాలయాల్లోనున్న బిడ్డలను చక్కగా ఆదరిస్తే మా ప్రయాస సఫలమైనట్లే. అందుకు పాఠకుల సహకారం ఎంతైనా అవసరం. మీకు తెలిసినటువంటి శరణాలయాల వివరాలు మాకు తెలియజేస్తే వాటి విషయంలో కూడా మేము స్పందించి అనేకులకు తెలియజేయుటకు అవకాశముంటుంది.**



***రెవ. డా. పి.జె.స్టీఫెన్‌పాల్ గారు జనవరిలో విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రం లో చేసిన ప్రసంగ సారాంశం ఆర్టికల్‌గా ఏప్రిల్ సంచికల్లో....***

***క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం***

***మునుపు మార్చి అని ప్రకటించాం. మార్పును గమనించగలరు.***

## రంగులిలా కనిపిస్తున్నాయి


తెల్లని కాంతి ఏడు రంగుల సమ్మేళనం. ఏదైనా వస్తువును మనం చూస్తున్నామంటే ఆ వస్తువు నుంచి వెలువడిన కాంతి కిరణాలు మన కంటి వెనుక ఉండే రెటీనాపై పడుతున్నాయన్న మాట. ఆ కాంతి, రెటీనాపై ఉండే శంఖువుల్లాంటి (cones) గ్రాహక కణాలను ఉత్తేజపరుస్తుంది. వీటిలో ఒకో కణం ఒకో తరంగదైర్ఘ్యం (wavelength) ఉండే కాంతి తరంగాలకు ప్రతిస్పందిస్తుంది. ఈ కణ సమూహాలపై పడే రకరకాల కాంతి సమాచారం నేత్రనాడి (optic nerve) ద్వారా మెదడులో ఉండే దృశ్యమాన పట్టకానికి (visul cortex) అందడం వల్ల ఆయా రంగులను మనం చూడగలుగుతాం.





పగలు-రాత్రి సమానంగా ఉన్న రోజులు సంవత్సరంలో రెండే!

అవి : మార్చి 21 & సెప్టెంబర్ 22



**31 జనవరి 1963 న నెమలి మన జాతీయ పక్షిగా గుర్తించబడింది.**

**పురివిప్పి ఆడే నెమలిలో మనకు సుమారు 200 పించాలు కనబడ్తాయి.**

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు — చందాలు పంపి పొందొచ్చు**

RNI APTEL/2006/17980



✝ నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. ఫిలి 1:21 ✝

# జెకర్యాస్ టానీ థోమస్ గారి జ్ఞాపకార్థ కూడిక



*తేది :*
**06-04-2009 సోమవారం**

*స్థలం :* ఐ.పి.సి. పెంతెకోస్తు చర్చి, గొల్లలపాలెం, విశాఖపట్నం-2

*సమయం :*
సా॥ 5 గం॥ల నుండి

అందరూ ఆహ్వానితులే

*ఆహ్వానించువారు :*
రెవ. డా. ఎం.ఎ. పాల్ గారు, రెవ. ఎస్.డి. నెల్సన్ గారు మరియు
రెవ. డా. విన్సెంట్ జకర్యా గారు
సెంట్రల్ కమిటి ఆఫ్ ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్స్ ఆండ్ క్రిస్టియన్ కమిటి, విశాఖ.

## బ్రదర్ ఎం. అనిల్ కుమార్ ప్రసంగీకులుగా పాస్టర్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో కాపర్ల సదస్సు

బ్రదర్ ఎం. అనిల్‌కుమార్ ముఖ్య ప్రసంగీకులుగా రెవ.డా. ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో కాపర్ల సదస్సు విశాఖలో జరిగింది. విశాఖ కాపర్లనేకులు ఈ సభలో పాల్గొన్నారు. సంసోను ప్రార్థనను బ్రదర్ ఎం. అనిల్ కుమార్ ప్రసంగంలో గుర్తుచేసారు. ప్రార్థన ఎలా చేయాలో వివరించారు. ప్రసంగం చివరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, గడిచిన 5 యేళ్లలో ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తుచేసారు. నేను రాజశేఖర్ రెడ్డికి అల్లుడైన తరువాతే ఆయన ముఖ్యమంత్రి అయారని ఆయన మద్దత్తు ఎప్పుడూ క్రైస్తవులకు ఉంటుందని రానున్న ఎన్నికల్లో క్రైస్తవులందరూ కాంగ్రెస్‌కే ఓటు వేయాలని కోరారు. సభలో పాస్టర్ ఎం.ఎ.పాల్, డా. దేవదాస్ సరోజినీ దంపతులు, డా.కె.ఆర్.సింగ్ తదితరులు పాల్గొన్నారు. ప్రసంగానికి ముందు బ్రదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సామ్యూల్ అనే సహోదరుడు తన సభలన్నింటిలో పాల్గొంటూ ఎంతో కష్టపడుతుంటారని ప్రశంసించారు. నేటి దినాల్లో ఓ గొప్ప ప్రసంగికుడనుకున్నవారు వారెందరు అలా తన యొద్ద ఉన్నవారిని గుర్తించి పదిమందికి చెప్తున్నారు. ఈ విషయంలో బ్రదర్ ఎం. అనిల్ కుమార్ అందరిలో ఆయనను గూర్చి చెప్పుట ఎంతైనా హర్షించదగిన పరిణామం అని కాపర్లనేకులు చెప్పారు. ఇలా అందరూ పాటిస్తే సహోదరుల మధ్య ఐఖ్యతకు కొదువేంటని కూడా చర్చించుకొనుట ఆ ప్రాంగణమంతా కనబడింది. డా. సువార్త రాజు తెలుగులో అనువదించారు. పాటల్లోను, వివరణల్లోను తనదైన శైలిని చూపించారని కూడా చెప్పుకున్నారు. రాబోవు రోజుల్లో విశాఖ క్రైస్తవ నాయకులను బట్టి కాంగ్రెస్‌కు క్రైస్తవులెంత అండదండలుగా ఉంటారో వేచి చూడాల్సిందే!





విశాఖపట్నం వై.యం.సి.ఎ. హాల్‌లో ఆలిండియా క్రిస్టియన్ పార్టీ తన అభ్యర్థుల జాబితాను వెల్లడించింది. పార్టీ అధ్యక్షులు సి.వి.ఎన్.రావు నాటి కార్యాక్రమాన్ని పాస్టర్ సమర్పణరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. వాక్య పరిచర్యకు పాస్టర్ ఎం.ఎ.పాల్ వచ్చారు. డా. కె. డేవిడ్‌రాజు కార్యాక్రమానికి అధ్యక్షులుగా వ్యవహరించారు. తన పలుకుల్లో డబ్బున్న వాళ్లు నిలబడరు. శక్తి గలవారికి సహాయం లేదని చెప్పారు. డా.కె.ఎ.పాల్‌కు తనకు మధ్య ఉన్న కొన్ని విభేదాలను గూర్చి ఆయన వివరించారు. ఒక మంచివాడుంటే రాజకీయాలు మారవని చెప్పారు. అందుకు ఉదాహరణగా సముద్రంలో బిందెడు నీళ్లు కలిపితే ఉప్పు పోదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చివరివరకు పాస్టర్ ఎం. ఎ. పాల్ ఉండి బలపర్చారు.



ప్రసంగిస్తున్న డా.కె.డేవిడ్‌రాజు ఇన్‌సెట్లో పాస్టర్ ఎం.ఎ.పాల్

పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తున్న దృశ్యం






Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20